http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 19 ఏప్రిల్ 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మరో బిల్లు తీసుకొస్తే
# అడ్డుకుంటాం

- 2023 మహిళా బిల్లును సోమవారం పార్లమెంట్‌లో పెట్టాలి
- సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్
- కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చిందని వెల్లడి
- మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్యప్రచారం చేస్తున్నారన్న సీఎం
- రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

హైదరాబాద్

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా బిల్లు వీగిపోవడం బీజేపీ విధానాల ఓటమిగా భావించాలని, మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్యప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని, మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయితీ లేదని సీఎం తెలిపారు. నిజాయితీగా మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకువస్తే పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేసేవారని తెలిపారు. ప్రధాని మోదీ ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య అంతరాలు పెట్టే విధానాన్ని విరమించుకోవాలని హితవు పలికారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై తమకు చిత్తశుద్ధి ఉందని, కేంద్రానికి ఆర్థిక వనరులు దక్షిణాది నుంచి అందుతున్నాయని పేర్కొన్నారు. యూపీ ఎన్నికలలోపు మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలు చేయాలని, 2023 మహిళా రిజర్వేషన్ల బిల్లును యథావిధిగా అమలు చేయాలని, మహిళా రిజర్వేషన్లలోనూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ - మిగతా3లో



## వేసవి తాపానికి గుడ్‌బై!

- ఈ నెల 26 వరకు వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- వర్షాలతో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పు ఉండే అవకాశం ఉందన్న వాతావరణశాఖ

## 2శాతం డీఏ పెంపు, గ్రామాలకు రూ.83వేల కోట్లు, కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం



- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు 2%డీఏ పెంపు
- జనవరి 2026 నుంచి అమలు
- గ్రామీణ రహదారులకు రూ.83,977 కోట్లతో పీఎంజీఎస్‌వై పొడిగింపు
- ఏపీలో రాజమండ్రి, విశాఖ మధ్య కొత్త రైల్వే లైన్లు



## విపక్షాలు భారీ మూల్యం
# చెల్లించుకుంటాయ్

- జీవితాంతం ఆ విషయంలో చింతిస్తాయ్
- విపక్షాలు జీవితాంతం పశ్చాత్తాపపడతాయని ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- మహిళల హక్కులను అడ్డుకున్నారని కిరణ్ రిజిజు ఆరోపణలు
- మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయింది

## దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం

- భారత్ అనే భావనను పరిరక్షించడానికే బిల్లును ఓడించాం
- డీలిమిటేషన్‌పై రాహుల్ గాంధీ
- పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కలిసి బిల్లును అడ్డుకున్నామన్న రాహుల్
- దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల బలం తగ్గించడమే కేంద్ర లక్ష్యమని విమర్శ
- తమిళనాడు సంస్కృతి, భాషపై బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ దాడి చేస్తున్నాయన్న ఆరోపణ



## ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం



- ప్రభుత్వానికి చీకటిరోజు
- మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ప్రియాంక గాంధీ
- మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ ప్రయోజనాల కోసమే బిల్లును తీసుకొచ్చినట్లు వ్యాఖ్య
- కేంద్రంపై విమర్శలు

## రాష్ట్రంలో రోజువారీ కూలీల్లో
# ఎస్సీలే అధికం

- తక్కువ వేతనాలు వచ్చే వృత్తులపైనే జీవనం
- 13 శాతం మందికి నో టాయిలెట్స్
- రోజువారీ కూలీల్లో అత్యధిక సంఖ్యలో ఎస్సీలోనే ఉన్నారని సర్వేలో వెల్లడి
- స్వయంగా సాగు చేసుకునే రైతులు 11 శాతం మాత్రమే
- బీసీల్లో జనాభాకు తగ్గట్టుగా దినసరి కూలీలు



హైదరాబాద్

రాష్ట్రంలోని ఎస్సీల్లో రోజువారీ కూలీలే అత్యధిక సంఖ్యలో ఉన్నారని సమగ్ర కుటుంబ సర్వే నివేదిక వెల్లడించింది. షెడ్యూల్డ్ కులాల వారిలో 25 శాతం మంది దినసరి కూలీలుగా, 29 శాతం మంది ఉపాధి హామీ పథకాల కింద కూలీలుగా, 27 శాతం మంది వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్నారు. కేవలం 11 శాతం మంది మాత్రమే స్వయంగా సాగు చేసుకునే రైతులు ఉన్నారు. మొత్తం జనాభాలో 17.4 శాతంగా ఉన్నప్పటికీ వివిధ రంగాల్లో దీనికి తగినంత ప్రాతినిధ్యం లేదు. 7 శాతం మంది మాత్రమే వ్యాపారాలు లేదా అనుబంధ రంగాల్లో వారి పని వారు చేసుకుంటున్నారు. ఇక షెడ్యూల్డ్ తెగల విషయానికి వస్తే 13 శాతం మంది రోజువారీ కూలీలుగా, 12 శాతం మంది ఉపాధి హామీ - మిగతా3లో

## మహిళలకు మరోసారి
# అన్యాయం



- కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- మహిళలకు మరోసారి అన్యాయం చేసిందని వెల్లడి
- రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారని విమర్శ
- కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ ను కలిపింది ఎంఐఎం పార్టీయే

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ మహిళలకు మరోసారి అన్యాయం చేసిందన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చారని కొనియాడారు. బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరసగా ఎన్నికల్లో - మిగతా3లో



## హార్ముజ్ వద్ద ఉద్రిక్తత.. రెండు నౌకలపై కాల్పులు

జలసంధి దాటిన భారత నౌకలు

## పార్లమెంటు ఉభయసభల నిరవధిక వాయిదా

- మహిళా రిజర్వేషన్లపై రాజ్యసభలో ప్రైవేటు బిల్లు
- ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సెషన్
- 3 రోజుల ప్రత్యేక సెషన్‌లో ఆమోదానికి నోచుకోని బిల్లులు
- స్పీకర్ ఓం బిర్లాను కలిసిన ప్రధాని, కేంద్ర మంత్రులు, ఎంపీలు



# విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకుంటాయ్

పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకొచ్చిన కీలక రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విపక్షాల వైఖరి దేశ మహిళలకు అన్యాయం చేసిందని, ఈ విషయంలో వారు జీవితాంతం చింతించాల్సి వస్తుందని మండిపడ్డారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై మోదీ స్పష్టంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. శనివారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన మోదీ, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని అన్నారు. దేశంలోని ప్రతి గ్రామానికి ఈ విషయాన్ని తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందని, ఈ నిర్ణయం రాజకీయంగా కూడా విపక్షాలకు భారీ మూల్యం చెల్లింపజేస్తుందని హెచ్చరించారు.

**బిల్లును అడ్డుకోవడం ఘోర పాపం: రిజిజు**

ఇదే విషయంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని ఆయన విమర్శించారు. మహిళలకు హక్కులు కల్పించే చట్టాన్ని అడ్డుకోవడం దుర్మార్గమని, దానిపై సంబరాలు చేసుకోవడం మరింత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లును అడ్డుకున్న విపక్ష నేతలు మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోయారని అన్నారు.



**రాహుల్ సమాధానం చెప్పాలని డిమాండ్**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ బిల్లును ఎలా అప్రజాస్వామికమని చెబుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని రిజిజు డిమాండ్ చేశారు. కేంద్రానికి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే స్పష్టమైన సంకల్పం ఉన్నప్పటికీ, విపక్షాలు అడ్డంకులు సృష్టించాయని ఆరోపించారు. డీలిమిటేషన్ అంశాన్ని సాకుగా చూపిస్తూ బిల్లును అడ్డుకోవడం సరైన విధానం కాదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన ఓటింగ్ లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో 298 మంది బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన రెండు మూడవ వంతు మెజారిటీ (352 ఓట్లు) రాకపోవడంతో బిల్లు తిరస్కరణకు గురైంది. బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో పాటు, డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదన కూడా ఉంది. 2029 ఎన్నికల నాటికి ఈ రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావాలని కేంద్రం భావించింది. అయితే విపక్షాలు ఈ విధానంపై అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ప్రధానంగా, డీలిమిటేషన్ తర్వాత దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే, కేంద్రం రాజకీయ లాభం కోసం ఈ బిల్లును ఉపయోగించుకుంటోందని కూడా ఆరోపించాయి. మహిళా రిజర్వేషన్‌కు తమ మద్దతు ఉన్నప్పటికీ, అమలు విధానం పట్ల అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు స్పష్టం చేశాయి. ఇక కేంద్రం మాత్రం ఈ ఆరోపణలను ఖండించిం ది. మహిళల సాధికారత కోసం తీసుకొచ్చిన చట్టాన్ని అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ నిజ స్వరూపాన్ని చూపించాయని పేర్కొంది. మహిళల ఆగ్రహాన్ని వారు తప్పక ఎదుర్కోవాల్సి వస్తుందని కిరణ్ రిజిజు హెచ్చరించారు. ఈ పరిణామం దేశ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. మహిళా రిజర్వేషన్ అంశం మరోసారి జాతీయ రాజకీయాల్లో ప్రధాన అజెండాగా మారింది. ముందున్న రోజుల్లో ఈ అంశంపై కేంద్రం, విపక్షాల మధ్య మరింత రాజకీయ పోరు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో పార్లమెంట్‌లో తీసుకొచ్చిన తాజా రాజ్యాంగ సవరణ వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అని ఆయన విమర్శించారు. దేశం అనే భావనను, రాష్ట్రాల సమాఖ్య వ్యవస్థను రక్షించడానికే ప్రతిపక్షాలు ఏకమై ఆ బిల్లును ఓడించాయని స్పష్టం చేశారు. తిరువల్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై విస్తృతంగా మాట్లాడారు. 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినప్పటికీ, మళ్లీ అదే పేరుతో బిల్లు తీసుకురావడం వెనుక దాగి ఉన్నది డీలిమిటేషన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాల వారీగా లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పులు చేసి దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

**దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు అసలు నిజం చెప్పలేదని రాహుల్ గాంధీ అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెంచడమే లక్ష్యమని చెప్పినా, ఆ బిల్లులో "దురుద్దేశపూరిత ఆలోచన" దాగి ఉందని విమర్శించారు. దేశ ఎన్నికల మ్యాప్‌ను మార్చి కొన్ని రాష్ట్రాల ప్రభావాన్ని తగ్గించాలనే ప్రయత్నమని పేర్కొన్నారు. అసోం, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఎన్నికల నియోజకవర్గాల



పునర్విభజన చేసి రాజకీయ సమీకరణాలను మార్చారని, అదే నమూనాను దేశమంతటా అమలు చేయాలని కేంద్రం చూస్తోందని ఆయన ఆరోపించారు. ఇది దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని, రాష్ట్రాల స్వరాన్ని అణగదొక్కే చర్యగా ఆయన అభివర్ణించారు. భారతదేశం ఒక రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. ప్రతి రాష్ట్రానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు, సంస్కృతి, భాష, సంప్రదాయాలు ఉన్నాయని చెప్పారు. వాటిని రక్షించుకోవడం ప్రతి రాష్ట్ర హక్కు అని అన్నారు. ప్రతి రాష్ట్రం స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగలగాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడుతో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. తమిళనాడు ప్రజలతో తనకు ప్రత్యేకమైన బంధం ఉందని, ఇక్కడికి వచ్చినప్పుడు సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతుందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు వెళ్లినప్పుడు కలిగే అనుభూతి ఇక్కడ కూడా ఉంటుందని ఆయన అన్నారు. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది రాష్ట్ర గుర్తింపును దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు. తమిళనాడును దిల్లీ నుంచి నియంత్రించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై మాట్లాడిన ఆయన, ప్రతిపక్షాలు ఒక పెద్ద రాయిలా నిలబడి ఆ బిల్లును అడ్డుకున్నాయని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడంలో ఇది కీలక ఘట్టమని అన్నారు. డీలిమిటేషన్‌ను రాజకీయ ఆయుధంగా ఉపయోగించాలనే ప్రయత్నాన్ని విఫలపరిచామని పేర్కొన్నారు. ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే, ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి, ఎన్డీఏ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమిలో భాగంగా 28 స్థానాల్లో పోటీ చేస్తోంది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికలను కేవలం ప్రభుత్వ మార్పు కోసం కాకుండా, రాష్ట్ర హక్కులను రక్షించే పోరాటంగా అభివర్ణించారు. తమిళనాడు భవిష్యత్తును తమిళ ప్రజలే నిర్ణయించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీజేపీ–ఆర్ఎస్ఎస్ శక్తులు రాష్ట్రంపై ఆధిపత్యం సాధించకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు.


## 2శాతం డీఏ పెంపు, గ్రామాలకు రూ.83వేల కోట్లు,

# కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

కేంద్ర కేబినెట్ శనివారం పలు కీలక నిర్ణయాలను ఆమోదించింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలిగించే విధంగా కరవు భత్యం (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) ను 2 శాతం పెంచింది. ప్రస్తుతం ఉన్న 58 శాతం డీఏను 60 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల కేంద్ర ఉద్యోగులు, 68 లక్షల పెన్షనర్లు లాభపడనున్నారు. ధరల పెరుగుదల నేపథ్యంలో ఉద్యోగులపై పడుతున్న భారం తగ్గించేందుకు 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఈ పెంపు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. డీఏ పెంపు కారణంగా కేంద్ర ఖజానాపై సంవత్సరానికి రూ.6,791 కోట్ల అదనపు భారం పడనుంది.

**రహదారుల అభివృద్ధికి నిధులు**

ఇక గ్రామీణాభివృద్ధి దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్న కేబినెట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై)ను 2028 వరకు పొడిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి కనెక్టివిటీని మెరుగుపర్చేందుకు వచ్చే మూడు సంవత్సరాల్లో రూ.83,977 కోట్లను ఖర్చు చేయనున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్లు, పాఠశాలలు, ఆసుపత్రులకు గ్రామాల నుంచి రాకపోకలు సులభతరం చేసే రహదారుల అభివృద్ధిపై ఈ నిధులు వినియోగించనున్నారు. రైల్వే రంగంలో కూడా కేంద్రం భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి నుంచి విశాఖపట్నం వరకు మరో రెండు రైల్వే లైన్ల నిర్మాణానికి రూ.9,889 కోట్లతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 198 కిలోమీటర్ల మేర ఈ ప్రాజెక్టు అమలవుతుంది. నిడదవోలు-- దువ్వాడ మధ్య కొత్త లైన్లు నిర్మించడంతో చెన్నై-- హౌరా ప్రధాన మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలను కవర్ చేయనుంది. ప్రస్తుతం ఈ మార్గంలో రైల్వే సామర్థ్యం 130 శాతానికి చేరుకోవడంతో తరచూ ఆలస్యాలు, రద్దీ సమస్యలు ఎదురవుతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణంతో ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇంకా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన, 2.67




కిలోమీటర్ల వయాడక్ట్, మూడు బైపాస్ మార్గాలు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్నారు. ఈ లైన్లు పూర్తయితే సరకు రవాణా వేగవంతం కావడంతో పాటు ప్రయాణికులకు కూడా సౌకర్యం పెరుగుతుంది.

అదేవిధంగా గాజియాబాద్--సీతాపూర్ మధ్య మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను విస్తరించడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. తూర్పు తీర ప్రాంతంలో ఉన్న విశాఖపట్నం, గంగవరం, మచిలీపట్నం, కాకినాడ పోర్టులకు రైల్వే కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది. ఈ మార్గం దేశంలో అత్యంత రద్దీగా ఉండే సరకు రవాణా మార్గాల్లో ఒకటిగా ఉండటంతో, పరిశ్రమల అభివృద్ధికి ఇది కీలకంగా మారనుంది.

**ప్రత్యేక నిధి ఏర్పాటు**

ఇక అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సముద్ర రవాణా భద్రతకు సంబంధించి కూడా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ మారిటైమ్ ఇన్సూరెన్స్ పూల్ అనే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కేబినెట్ ఆమోదించింది. దీనికి సుమారు రూ.13,000 కోట్ల సావరిన్ గ్యారంటీ ఇవ్వనున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు, ముఖ్యంగా హర్మూజ్ జలసంధిలో జరుగుతున్న దాడుల కారణంగా సముద్ర రవాణాపై ప్రమాదాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత నౌకలు, అలాగే భారతదేశానికి వస్తున్న లేదా ఇక్కడి నుంచి వెళ్లే సరకు నౌకలకు బీమా రక్షణ కల్పించేందుకు ఈ నిధి ఉపయోగపడనుంది. ఈ ఇన్సూరెన్స్ పూల్ ద్వారా నౌకలు, సరుకు, యంత్రాంగం, యుద్ధ సంబంధిత ప్రమాదాలు సహా అన్ని రకాల రిస్క్‌లకు కవరేజీ అందించనున్నారు. అంతర్జాతీయ బీమా సంస్థలపై ఆధారాన్ని తగ్గిస్తూ, దేశీయంగా బీమా వ్యవస్థను బలోపేతం చేయడమే దీని ముఖ్య ఉద్దేశం. మొత్తంగా చూస్తే, ఉద్యోగులకు ఆర్థిక ఉపశమనం, గ్రామీణాభివృద్ధికి ప్రోత్సాహం, రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ, సముద్ర రవాణా భద్రత వంటి కీలక రంగాల్లో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసేలా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పార్లమెంటు ఉభయసభల నిరవధిక వాయిదా

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభంకాగానే సభ్యులు జాతీయ గేయాన్ని ఆలపించారు. అనంతరం ఎటువంటి ఇతర చర్చలు, బిల్లుల ప్రక్రియలు లేకుండానే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధిక వాయిదా వేశారు. సభ ప్రారంభం కాగానే బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన ముగింపు వ్యాఖ్యలను స్పీకర్ చదివారు. సభ వాయిదా పడే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు సభలో ఉన్నారు. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంటు బడ్జెట్ సెషన్ ముగిసిన సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాను గౌరవపూర్వకంగా కలిసిన వారిలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ ఎంపీలు కుమారి సెల్జా, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

**రాజ్యసభ సైతం**

ఇక శనివారం ఉదయం రాజ్యసభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. బడ్జెట్ సమావేశాలు, ప్రత్యేక సమావేశాలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈసారి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాజ్యసభ సుమారు 157 గంటల 40 నిమిషాల పాటు పనిచేసిందని, 109.87 శాతం ఉత్పాదకతను సాధించిందని ఛైర్మన్ వెల్లడించారు. బడ్జెట్ సెషన్‌లో 117 ప్రశ్నలు, 446 జీరో అవర్ అభ్యర్థనలు, 207 స్పెషల్ మెన్షన్లకు అవకాశాన్ని ఇచ్చామన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాలుగు రోజుల చర్చలో 79 మంది ఎంపీలు, బడ్జెట్‌పై నాలుగు రోజుల చర్చలో 97 మంది ఎంపీలు పాల్గొన్నారని రాజ్యసభ ఛైర్మన్ తెలిపారు. ఈ సెషన్‌లోనే ఏప్రిల్ 17న రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. రాజ్యసభ చరిత్రలో ఒక నామినేటెడ్ సభ్యుడు ఈ పదవిని చేపట్టడం ఇదే తొలిసారి.

**వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు**

మొత్తం మీద మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు గురువారం రోజు లోక్‌సభలో వీగిపోయింది. మూడింట రెండు వంతుల మెజారిటీ లేకపోవడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో దానికి అనుబంధంగా ఉన్న యూటీ చట్ట సవరణ సహా డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.

**మహిళా రిజర్వేషన్లపై ప్రైవేటు బిల్లు**

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లును డీఎంకే ఎంపీ పీ విల్సన్ శనివారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. దేశంలోని 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజన చేయకుండా, జనగణనతోనూ సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల నుంచే మహిళా కోటాను అమలు చేయాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, దిల్లీలలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచకుండా, నియోజకవర్గాలను పునర్విభజన చేయకుండా, జనగణనతో సంబంధం లేకుండా మహిళా కోటాను అమలు చేయాలని ప్రపోజ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో శాశ్వతంగా 33 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉంటాయని ప్రైవేటు మెంబర్ బిల్లులో పేర్కొన్నారు. శనివారం రోజు సభకు సంబంధించిన మిగతా కార్యకలాపాలన్నీ ఆపేసి, ఈ బిల్లుపైనే చర్చకు అవకాశాన్ని ఇవ్వాలంటూ రూల్ 267 ప్రకారం రాజ్యసభ ఛైర్మన్‌కు డీఎంకే ఎంపీ పీ విల్సన్ నోటీసు ఇచ్చారు.

**బీజేపీ వర్సెస్ విపక్షాలు**

విపక్షాల మొండి వైఖరి వల్లే మహిళలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రక బిల్లు ఆమోదానికి నోచుకోలేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విమర్శించారు. ఆ బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజన, జనగణనలతో లింక్ పెట్టినందు వల్లే తాము మద్దతు ఇవ్వలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. మహిళా కోటా ముసుగులో భారతదేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేందుకు బీజేపీ యత్నించిందని ఆయన ఆరోపించారు. తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక పార్లమెంటు సెషన్ రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

## ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం

మహిళల రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. మహిళలకు తక్షణమే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం దిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ప్రియాంక గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'అన్ని పార్టీల మద్దతుతో 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి తీసుకురావాలి. అమలు కోసం చిన్న మార్పులు అవసరమైతే చేయండి. కానీ ఆలస్యం చేయకుండా మహిళలకు హక్కులు వెంటనే ఇవ్వండి. మహిళా రిజర్వేషన్‌కు మేం వ్యతిరేకం కాదు. అయితే దానిని జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియలతో అనుసంధానం చేయడానికే వ్యతిరేకం. ఇతర అంశాలతో కలిపి ప్రజలను తప్పుదోవ పట్టించకండి. వెంటనే అమలు చేయండి' అని ప్రియాంక గాంధీ అన్నారు.

**ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**

కేంద్రంపై ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమని, విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని ప్రియాంకగాంధీ వ్యాఖ్యానించారు. ఫెడరల్ వ్యవస్థను బలహీనపరచే ప్రభుత్వ ప్రయత్నం విఫలమైందని అన్నారు. ఇది రాజ్యాంగానికి, దేశానికి, ప్రతిపక్ష ఐక్యతకు విజయమని తెలిపారు. మహిళా మెస్సయ్య కావాలని ప్రధాని నరేంద్ర మోదీ భావించారని విమర్శించారు. ఇది వారికి బ్లాక్? డే అని అన్నారు. మహిళల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఏం జరుగుతుందో వారు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రచారం, మీడియా హైప్ ఇక పనిచేయదని పేర్కొన్నారు.

## హార్ముజ్ వద్ద ఉద్రిక్తత..

## రెండు నౌకలపై కాల్పులు..

హార్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్త పరిస్తితులు నెలకొంటున్నాయి. తాజాగా హార్ముజ్ జలసంధిని దాటేందుకు ప్రయత్నిస్తున్న రెండు నౌకలపై ఇరాన్‌లోని ఐఆర్‌జీసీకి చెందిన గన్ బోట్స్ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఎలాంటి హెచ్చరిక, సమాచారం లేకుండానే ఈ కాల్పులు జరిగినట్లు నౌకలోని కెప్టెన్లు తెలిపినట్లు బ్రిటన్‌కు చెందిన మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సంస్థ వెల్లడించింది. అయితే, ఈ కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని వివరించింది. మరోవైపు ఇండియాకు చెందిన చమురు నౌక ఒకటి శనివారం హార్ముజ్ జలసంధిని దాటింది. దేశ్ గరిమ అనే నౌక ఈ జలసంధిని దాటినట్లు అక్కడి ట్రాఫిక్ డాటా ద్వారా తెలిసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత జలసంధిని దాటిన పదో భారత నౌక ఇది. ఖతార్‌లోని రస్ లాఫ్ఫాన్ పోర్టు నుంచి ఈ నౌక ఇండియాకు వస్తోంది. ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద ఈ నౌక ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఈ రోజు హార్ముజ్ నుంచి వివిధ దేశాలకు చెందిన ఎనిమిది నౌకలు దాటినట్లు అంచనా. హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేస్తున్నట్లు ప్రకటించడానికి ముందే ఈ నౌకలు ఈ ప్రదేశాన్ని దాటి ఉండొచ్చు. ప్రస్తుతం హార్ముజ్‌ను ఇరాన్ మూసేసిన నేపథ్యంలో మళ్లీ నౌకల రవాణా నిలిచిపోనుంది. హార్ముజ్ ప్రస్తుతం ఇరాన్ మిలిటరీ నియంత్రణలో ఉంది. ఇంకోపక్క లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఆ దేశంతో ఇరాన్ పది రోజులపాటు కాల్పుల ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఒక పక్క ఈ ఒప్పందం ఉన్నప్పటికీ లెబనాన్‌లోని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని యెల్లో లైన్ వద్ద ఉన్న తీవ్రవాదులు కాల్పుల విరమణ నిబంధనలు ఉల్లంఘించడంతో తాము దాడులు చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. మరోవైపు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా హెచ్చరిక జారీ చేశారు. ఈ రెండు దేశాల మధ్య పాకిస్తాన్ వేదికగా సోమవారం రెండో దశ చర్చలు జరగనున్న నేపథ్యంలో ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం లోపు ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే.. మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరించారు.

# వేసవి తాపానికి గుడ్‌బై!

తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 26 వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం, క్యూములోనింబస్ మేఘాలతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

**గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పు ఉండే అవకాశం**

ఇవాళ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు వర్ష సూచన ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. రేపు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్,పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు వర్ష సూచన ఉందని ప్రకటించింది. వర్షం కురిసే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణశాఖ వర్షాలతో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**పంటను కాపాడుకోలేక రైతులు సతమతం**

నిజామాబాద్ జిల్లాలో సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన నానా బీభత్సం సృష్టించింది. చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దైంది. సిరికొండ, ధర్పల్లి, డిచ్?పల్లి, ఇందల్వాయి మండలంలో పొద్దంతా ఎండ కొట్టి సాయంత్రం అకాల వర్షం పడడంతో పంటను కాపాడుకోలేక రైతులు సతమతం అయ్యారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



**ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పులు వీస్తున్నాయి**

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మేర నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోత వాతావరణం ఎక్కువగా ఉంటుందని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పులు వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల అసౌకర్య పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. ఉపరితల చక్రవాత అవర్తనం, ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ నెల 26 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాల వల్ల ఉష్ణోగ్రతల్లో అతి స్వల్పంగా మార్పు ఉంటుందని తెలిపారు.

**కుమురంభీం జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత**

శనివారం కుమురంభీం జిల్లా కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచనలు చేసింది.

# అడగంటుతున్న భూ గర్భజలాలు

**కరీంనగర్ :** వేసవిలో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతుండగా, కరీంనగర్ జిల్లాలోని నీటివనరులన్నీ నిండుకున్నాయి. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు అడుగంటి ఒండ్రు మట్టి తేలితున్నాయి. జిల్లా పరిధిలోని చిన్న, మధ్య తరహా, భారీ ప్రాజెక్టుల్లో కూడా నీటి నిల్వలు అదిగంటుతున్నాయి. ఉక్కపోత, భరించలేని వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు కూడా నీటిని అదే స్థాయిలో వినియోగిస్తున్నారు.ఈ ప్రభావం భూగర్భ జలాలపై పడుతోంది. చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నా రు. తమ స్థిరాస్తులు, ఆభరణాలు తనాఖా పెడుతూ, అట్టడుగుకు చేరిన నీటిని పైకి తె చ్చేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. నీటిమట్టంపై జిల్లా భూగర్భ జలవనరుల శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది మార్చిలో 8.10 మీటర్లు, ఏప్రిల్ లో 9.02 మీటర్ల సగటు నీటిమట్టం నమోదైంది.గత ఏడాది వేసవిలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలమట్టంలో మార్పు వచ్చి, కొంతమేర ఉపశమనం కలిగింది. అనంతరం అసలు రెయినీ సీజన్లోనే వర్షా లు ముఖం చాటేయగా, ఎప్పటికప్పుడు భూగర్భజలాలు పాతాళానికి పడిపోతున్నా యి. అడపాదడపా వర్షాలు కురిసినా వాటి తో భూగర్భజలాలు పెరగలేదని భూగర్భ జల వనరుల శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో వేసవి తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వరి పంట కు సరిపడా నీరు అందకపోవడంతో పం టలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ బావుల్లో పేరుకుపోయిన మట్టిని క్రేన్ల సహాయంతో తొలగిస్తున్నారు. నీటి నిల్వలు పెరగాలని ఆశిస్తూ పెద్ద మొ త్తంలో ఖర్చు పెట్టి బావులను శుభ్రం చేస్తున్నారు. అంతేకాకుండా, మరింత నీరు అం దుబాటులోకి రావాలనే ఉద్దేశంతో బావుల పక్కనే సైడ్ బోర్లు కూడా వేయిస్తున్నారు.కరీంనగర్ ఎల్ఎండీ సామర్థ్యం 24.034 టి ఎంబసీ లు కాగా జలాశయంలో నీటి నిల్వలు 6.9 టీఎంసీలకు పడిపోవడంతో నగరంలో నీటి కష్టాలు మొదలయ్యాయి. గతంలో ప్రతిరోజూ 55 ఎంఎల్డీల నీటిని సరఫరా చేసిన నగరపాలక సంస్థ, రెండు రోజులకు ఒకసారి సరఫరా చేసేందుకు సిద్ధం అవుతుంది ఎంఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృథా చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు నుంచి ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.



# గ్యాస్ ఏజెన్సీల దందా...

**వరంగల్ :** హనుమకొండ జిల్లాలో గ్యాస్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు సామాన్య ప్రజలకు, చిరు వ్యాపారులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆన్లైన్ బుకింగ్ పేరుతో జాప్యం చేస్తూ.. మరోవైపు అధిక ధరలకు బ్లాక్లో సిలిండర్లను విక్రయిస్తూ ఏజెన్సీలు కాసుల వేటలో పడ్డాయనే విమర్శలు బాహటంగా వినిపిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఫలితంగా, దోపిడీ పర్వం యథేచ్ఛగా సాగుతోందనే విమర్శలు వస్తున్నాయిగ్యాస్ కొరత కారణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొంతకాలం గడువు విధిస్తూ ఆన్లైన్ బుకింగ్ విధానం వినియోగదారులకు సౌకర్యంగా ఉండాల్సింది పోయి, ఇబ్బందుల పాలయ్యేలా చేస్తోందని వినియోగదారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక సిలిండర్ బుక్ చేస్తే అది ఇంటికి చేరడానికి 20 రోజులకు పైగా సమయం పడుతోందని, దీనివల్ల సామాన్యులు కట్టెల పొయ్యి వైపు చూడాల్సిన పరిస్థితి తలెత్తుతుందని చెబుతున్నారు. వెంటనే ఈ ఆన్లైన్ విధానాన్ని పక్కన పెట్టి, పాత పద్ధతిలోనే ఇంటింటికీ సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కొన్ని ఏజెన్సీలు, డెలివరీ బాయ్ లు అనుసరిస్తున్న కొత్త తరహా మోసం వినియోగదారులను విస్మయానికి గురిచేస్తోంది. గ్యాస్ పంపిణీ చేయకముందే వినియోగదారుల వద్ద నుంచి రకరకాల సాకులతో ఓటిపి లను సేకరిస్తున్నారు. సాఫ్ట్వేర్లో డెలివరీ అయినట్లు చూపిస్తూ.. ఆ సిలిండర్లను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.వంట గ్యాస్ ధర అధికారికంగా రవాణా చార్జీలతో కలిపి 1000 ఉండగా, బ్లాక్లో రూ. 2 వేలకు విక్రయిస్తున్నారని, ఇక ఇదే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1850 ఉండగా, ఏకంగా 3వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ ధరల సెగ హోటల్ యజమానులకు, బజ్జీల బండి వ్యాపారులకు గట్టిగా తగులుతోంది. కమర్షియల్ గ్యాస్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరడంతో వ్యాపారాలు సాగించడం భారంగా మారింది. పోనీ కట్టెల పొయ్యి మీద వంట చేద్దామన్నా.. కట్టెల ధరలు కూడా వేలల్లో ఉండటంతో 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' చందంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, పౌరసరఫరాల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్న గ్యాస్ ఏజెన్సీల గోదాములపై దాడులు నిర్వహించి, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గృహ, వాణిజ్య వినియోగదారులు కోరుతున్నారు.గ్యాస్ పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై సివిల్ సప్లై డిటి సదానందం స్పందిస్తూ.. వినియోగదారుల వద్ద నుంచి ముందస్తుగా ఓటిపిలు సేకరించడం, సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ ఏజెన్స



## మరో బిల్లు తీసుకొస్తే అడ్డుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు.

**గల్లీ నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాం**

నిన్న లోక్‌సభలో బిల్లు వీగిపోవడంతో ప్రధాని మోదీ అహంకారం తగ్గిందన్న సీఎం తప్పుడు చట్టాలు తీసుకొస్తే గల్లీ నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతామని వెల్లడించారు. 2023 మహిళా బిల్లును సోమవారం పార్లమెంట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. 2023 మహిళా బిల్లును పెడితే మద్దతు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**మరో బిల్లు తీసుకొస్తే అడ్డుకుంటాం**

మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని కొనియాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించట్లేదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ పంతాలు, పట్టింపులకు పోవాల్సిన పనిలేదని హితవు పలికారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి సవరణ తీసుకువచ్చినా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ముసుగులో మరో బిల్లు తీసుకువస్తే గుర్తించి అడ్డుకుంటామని హెచ్చరించారు. "లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులను చర్చలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఓటమిని ప్రజలు కళ్లారా చూశారు. ఈ ఓటమి భారతీయ జనతా పార్టీ తెచ్చిన చట్టాల ఓటమిగా చూడాల్సిన అవసరం లేదు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధే ఓటమికి గురైంది. మహిళా రిజర్వేషన్ల ముసుగులో సీట్లను పెంచాలని చూశారు"

## రాష్ట్రంలో రోజువారీ కూలీల్లో ఎస్సీలే అధికం

-మొదటిపేజీ తరువాయి

పథకాల కింద కూలీలుగా, 17 శాతం మంది వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్నారు. 23 శాతం మంది స్వయంగా సాగు చేసుకునే రైతులుగా ఉన్నారు. ఇక మొత్తం జనాభాలో 10.3 శాతంగా ఉన్న ఎస్టీ విభాగంలో 17 శాతం మంది వ్యవసాయ కూలీలుగా, 13 శాతం మంది రోజువారీ కూలీలుగా, 12 శాతం మంది ఉపాధి హామీ పథకాల కింద కూలీలుగా పని చేస్తున్నారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే అత్యధిక శాతం మంది తక్కువ వేతనాలు వచ్చే వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నారని స్పష్టమవుతోంది. వీరిలో 3 శాతం మందికి మాత్రమే మధ్యతరహా లేదా భారీ స్థాయి వ్యాపారాలు సొంతంగా ఉన్నాయి.

**బీసీల్లో జనాభాకు తగ్గట్టుగా**

ఇక బీసీల విషయానికొస్తే వీరు మొత్తం జనాభాలో 52.6 శాతంగా ఉన్నారు. ఇందులో రోజువారీ కూలీలుగా పని చేసేవారిలో వీరి వాటా 58 శాతంగా ఉంది. అదేవిధంగా ఉపాధి హామీ పనుల్లో 58 శాతం కాగా, వ్యవసాయ కూలీల్లో 52 శాతంగా ఉంది. సాగుదారులుగా ఉన్న వారిలో బీసీలు 54 శాతం ఉన్నారు. వ్యాపార రంగంలో కూడా వీరి ప్రాతినిధ్యం గణనీయంగా ఉండటంతో 53 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో వీరి వాటా 54 శాతం కాగా, ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో 53 శాతంగా ఉంది. భారీ పరిశ్రమలు, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లోని మొత్తం వీరు 53 శాతం ఉన్నారని నివేదికలో పేర్కొంది.

**ఓసీల్లో 4 శాతం మాత్రమే**

ఓపెన్ కేటగిరీల విషయానికి వస్తే రోజువారీ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీల్లో వీరి వాటా కేవలం 4 శాతం మాత్రమే. సాగుదారులతో అయితే 12 శాతం, వ్యాపారాల్లో 39 శాతం, ప్రభుత్వ ఉద్యోగాల్లో 19 శాతం, ప్రైవేటు రంగంలో 29 శాతంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే మొత్తం జనాభాలో కేవలం 56.4 శాతం మంది మాత్రమే 12వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో షెడ్యూల్డ్ కులాల శాతం 57 శాతంతో సగటు కంటే కొంచెం ఎక్కువగా ఉంది. ఇక బీసీలు, షెడ్యూల్డ్? తెగల విషయానికి వస్తే నమోదైన గణాంకాలు వరుసగా 54, 53 శాతంగా ఉన్నాయి.

**మరుగుదొడ్ల సౌకర్యం లేదు**

తెలంగాణలో మొత్తం జనాభాలో 13.5 శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో లేదు. ఈ టాయిలెట్? సౌకర్యాల లేమి ఎస్టీ జనాభాలో 32.5 శాతం మంది, ఎస్సీలో 18.8 శాతం, బీసీల్లో 10.8 శాతం, ఓసీల్లో 4.5 శాతంగా ఉంది. వివిధ సామాజిక వర్గాల మధ్య పారిశుద్ధ్యం, ఆరోగ్యం అసమానతలకు ఈ విషయం ఒక సూచికగా గుర్తుంటుందని నివేదికలో పేర్కొంది. ప్రత్యేకించి ఈ సమస్య మహిళ భద్రత, గౌరవానికి సంబంధించిన విషమని తెలిపింది.

## మహిళలకు మరోసారి అన్యాయం




-మొదటిపేజీ తరువాయి

ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని ఎద్దేవా చేసారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకుని తప్పు చేశారని, రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారని పేర్కొన్నారు.

**అసదుద్దీన్ ఓవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు**

సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్‌గాంధీ మాట్లాడారని, ప్రధాని మోదీని జాదుగర్ అంటూ రాహుల్‌గాంధీ అవమానించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడు తెలంగాణలో ఉన్నారని, అసదుద్దీన్ ఓవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకే మహిళా బిల్లును ఓడించారని వెల్లడించారు. మహిళల ఆకాంక్షలకు అసదుద్దీన్ ఓవైసీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు.

**మహిళలకే కాకుండా దక్షిణాదికి తీవ్ర అన్యాయం చేశారు**

దేశంలోని 70 కోట్ల మంది మహిళల రాజకీయ అవకాశాలను దెబ్బతీసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని ప్రజాక్షేత్రంలో ఎక్కడికక్కడ నిలదీస్తామని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. 131వ రాజ్యాంగ సవరణకు అడ్డుకోవడం ద్వారా మహిళలకే కాకుండా దక్షిణాదికి తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగణన ద్వారా డీలిమిటేషన్ జరిగితే తీవ్ర నష్టం జరుగుతుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

"కాంగ్రెస్ పార్టీ మహిళలకు మరోసారి అన్యాయం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉంది. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడు తెలంగాణలో ఉన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు మహిళా బిల్లును ఓడించారు. మహిళల ఆకాంక్షలకు అసదుద్దీన్ ఓవైసీ దగ్గర తాకట్టు పెట్టారు"


కిషన్ రెడ్డి శుక్రవారం మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గకుండా డిలిమిటేషన్ జరుగుతుందని పునరుద్ఘాటించారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందనే ఆవేదనతోనే ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్? ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆరోపించిన కిషన్ రెడ్డి మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకమని అన్నారు. మహిళల రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్? ను కలిపింది ఎంఐఎం పార్టీయేనని ఆరోపించారు.

## సంపాదకీయం

# మహిళా రిజర్వేషన్లు.. చరిత్రలో మరో కీలక మలుపు

లోకసభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు వీగిపోవడం దేశ రాజకీయాలలో మరో కీలక మలుపుగా నిలిచింది. రాజ్యాంగ సవరణ స్థాయి బిల్లులు సాధారణ చట్టాల కంటే విభిన్నమైన ప్రామాణికతను, విస్తృత రాజకీయ సమ్మతిని కోరుకుంటాయి. 131వ రాజ్యాంగ సవరణగా ప్రతిపాదించ బడిన ఈ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్ల పెంపు వంటి కీలక ప్రతిపాదనలు ఒకేసారి లోకసభ ముందుకు రావడం రాజకీయంగా ఆసక్తికరమైనా, వ్యూహాత్మకంగా ప్రమాదకర నిర్ణయంగా మారింది. 528 మంది సభ్యులు పాల్గొన్న ఓటింగ్‌లో 298 అనుకూల ఓట్లు, 230 వ్యతిరేక ఓట్లు రావడం గణాంక పరంగా మెజార్టీలా కనిపించినా, రాజ్యాంగ సవరణకు అవసరమైన రెండు-మూడవ వంతు మెజార్టీ సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇదే ఈ పరిణామానికి మూల కారణం. ఈ పరిణామాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా మహిళా రిజర్వేషన్ల చరిత్రను పరిశీలించాల్సి ఉంటుంది. 1990ల నుంచే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచన రాజకీయ చర్చల్లో నిలిచింది. 1996లో మొదటిసారి ఈ బిల్లు ప్రవేశపెట్ట బడినా, అప్పటి నుండి అనేకసార్లు అది పార్లమెంట్‌లో ప్రవేశించి నిలిచి పోయింది. 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా, లోకసభలో ఆమోదం పొందకపోవడం వల్ల చట్టరూపం దాల్చలేదు. అంటే, మహిళా రిజర్వేషన్లు భారత రాజకీయాల్లో ఒక 'అసంపూర్తి వాగ్దానం'గా మిగిలి పోయాయి. ప్రస్తుత సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును మళ్లీ తీసుకురావడం వెనుక రాజకీయ, సామాజిక రెండు కోణాలు ఉన్నాయి. ఒకవైపు మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని చెప్పుకోవడం, మరోవైపు ఎన్నికల ముందు మహిళా ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా కనిపించింది. అయితే, ఈ బిల్లును ఇతర రెండు కీలక బిల్లులతో కలిపి ఒకేసారి ప్రవేశ పెట్టడం ప్రభుత్వ వ్యూహంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అనేది అత్యంత సున్నితమైన అంశం. జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే భయం చాలా కాలంగా ఉంది. ఇదే సమయంలో కేంద్ర పాలిత ప్రాంతాల సీట్ల పెంపు ప్రతిపాదన కూడా రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అంశంగా నిలిచింది. ఈ రెండు అంశాలు ప్రాంతీయ అసమానతలు, రాజకీయ ప్రయోజనాల చుట్టూ తిరుగుతుండగా, మహిళా రిజర్వేషన్ అనే సర్వసాధారణంగా అంగీకరించ దగిన అంశాన్ని కూడా వివాదంలోకి లాగినట్లైంది. లోకసభలో జరిగిన ఓటింగ్ గణాంకాలను పరిశీలిస్తే, ప్రభుత్వం సాధారణ మెజార్టీని సాధించినప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన ప్రత్యేక మెజార్టీ దూరంగా ఉంది. మొత్తం హాజరైన సభ్యులలో కనీసం రెండు మూడవ వంతు అనుకూల ఓట్లు అవసరం. 528 మంది సభ్యులు ఉన్న సందర్భంలో కనీసం 352 ఓట్లు అవసరం కాగా, ప్రభుత్వం 298 ఓట్లకే పరిమితమైంది. అంటే సుమారు 54 ఓట్ల లోటుతో బిల్లు వీగిపోయింది.ఇక్కడ ప్రధాన ప్రశ్న ఏమిటంటే?ఇది ప్రభుత్వ వ్యూహపరమైన పొరపాటా? లేక ఉద్దేశపూర్వక రాజకీయ ప్రణాళికా? విశ్లేషకుల అభిప్రాయాలు ఈ విషయంలో విభిన్నంగా ఉన్నాయి. ఒక వర్గం అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వం మూడు బిల్లులను కలిపి ప్రవేశపెట్టడం ద్వారా ప్రతిపక్షాలను చిక్కులో పెట్టాలని భావించింది. మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తే మహిళా వ్యతిరేకులుగా ముద్ర పడుతుంది; మిగతా బిల్లులకు అనుకూలంగా ఓటు వేస్తే తమ రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయి. ఈ పరిస్థితిలో ప్రతిపక్షాలు విభజిత మవుతాయని ప్రభుత్వం అంచనా వేసి ఉండవచ్చు. అయితే వాస్తవ ఫలితం వ్యతిరేకంగా వచ్చింది. ప్రతిపక్షాలు ఈ మూడు బిల్లులను వేర్వేరుగా పరిశీలించాలని డిమాండ్ చేశాయి. ముఖ్యంగా పునర్విభజన అంశంపై స్పష్టత లేకపోవడం, మహిళా రిజర్వేషన్ అమలు ఎప్పటి నుంచి అనేది తెలియక పోవడం, కొన్ని వర్గాలకు ఉప-రిజర్వేషన్ల అంశం స్పష్టంగా లేకపోవడం వంటి కారణాలు ప్రతిపక్షాలను ఒక్కటిగా నిలబెట్టాయి. ఫలితంగా వారు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసే నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ మరో కీలక అంశం ప్రాంతీయ పార్టీల వైఖరి. కొన్ని ప్రాంతీయ పార్టీలు మహిళా రిజర్వేషన్‌కు మౌలికంగా అనుకూలంగానే ఉన్నప్పటికీ, పునర్విభజనతో తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందనే భయంతో బిల్లును వ్యతిరేకించాయి. అంటే, మహిళా సాధికారత అనే అంశం ప్రాంతీయ రాజకీయాల కంటే తక్కువ ప్రాధాన్యత పొందినట్లు కనిపించింది.కేంద్ర ప్రభుత్వానికి ఇది రాజకీయంగా కూడా ఒక హెచ్చరికగా భావించవచ్చు. రాజ్యాంగ సవరణలు కేవలం సంఖ్యలతో కాదు, విశ్వాసంతో ఆమోదం పొందాలి. ప్రతిపక్షాలను సంప్రదించకుండా, విస్తృత చర్చలు లేకుండా, కీలక బిల్లులను ఒకేసారి ప్రవేశపెట్టడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. దీనిని వ్యూహాత్మక పొరపాటు అని చెప్పడం అతిశయోక్తి కాదు.అయితే మరో కోణంలో చూస్తే, ఇది ఒక రాజకీయ ప్రయోగంగా కూడా భావించవచ్చు. ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశపెట్టి, ప్రతిపక్షాల అసలు వైఖరిని ప్రజల ముందు ఉంచాలని భావించి ఉండవచ్చు. మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇస్తున్నామని చెప్పుకునే పార్టీలే చివరకు వ్యతిరేకంగా ఓటు వేసిన పరిస్థితి ప్రజల్లో చర్చకు దారి తీస్తుంది. ఎన్నికల సమయంలో ఇది ఒక ప్రధాన ప్రచార అంశంగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, లోకసభలో ఈ మూడు బిల్లులు వీగిపోవడం ఒకే సమయంలో రాజకీయ వ్యూహం, లెక్కచేసిన రిస్క్, అలాగే అమలు లోపం? కలయికగా కనిపిస్తుంది. మహిళా రిజర్వేషన్ వంటి కీలక సామాజిక సంస్కరణ మరోసారి ఆలస్యమవడం బాధాకరం. అయితే ఈ సంఘటన భవిష్యత్తులో ఇలాంటి బిల్లులను ఎలా ప్రవేశపెట్టాలి, ఎలా సమ్మతి సాధించాలి అనే విషయంలో ఒక పాఠంగా నిలుస్తుంది. దేశ రాజకీయాలలో సంఖ్యల గణితం మాత్రమే కాదు, సమన్వయం, సమ్మతి, సమగ్ర దృక్పథం కూడా అంతే ముఖ్యమని ఈ పరిణామం స్పష్టంగా తెలియ జేస్తోంది. మహిళా రిజర్వేషన్లు అమలు కావాలంటే, అది కేవలం బిల్లుగా కాకుండా, రాజకీయ సంకల్పంగా మారాలి. లేదంటే, అది ప్రతి సారి పార్లమెంట్ గడప దాటక ముందే నిలిచిపోతూనే ఉంటుంది.

# అలుపెరుగని పోరాట యోధుడు




భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 - ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యే?క రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్ధానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు.

బారువాలోగల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాధం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929-30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు.

ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా- లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు. 1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

# జీవుల్ని ఏ అతీతశక్తీ సృష్టించలేదు..



డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 ? ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేకపోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించలేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది.

చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823-1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనేఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిధ్యాలే తరాలు మారుతూపోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామవాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది.అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేధించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్దాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# చదువుల కొలువులో.. వేధింపుల సెగ!

**మెడికో సురేష్ నాయక్ మృతిపై 'సమతా సైనిక దళ్' ఆగ్రహం**
**ఇది ముమ్మాటికీ సామాజిక హత్యే**
**రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్**
**ర్యాగింగ్ భూతాన్ని పారదోలాలని డిమాండ్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

ఉస్మానియా వైద్య కళాశాలలో పీజీ విద్యార్థి డాక్టర్ కత్రావత్ సురేష్ నాయక్ మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెను కలకలం రేపుతోంది. వైద్య వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన యువ డాక్టర్ అర్ధాంతరంగా తనువు చాలించడంపై 'సమతా సైనిక దళ్' తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని కేవలం ఆత్మహత్యగా చూడలేమని, సీనియర్ల వేధింపులు మరియు అధికారుల నిర్లక్ష్యం కలిసి చేసిన 'సామాజిక హత్య'గా ఆయన అభివర్ణించారు.సురేష్ మృతికి గల కారణాలపై డాక్టర్ నగేష్ స్పందిస్తూ.. విద్యార్థుల మెదళ్లలో కుల వివక్ష, ఆధిపత్య ధోరణులను నూరిపోస్తున్న శక్తులను తక్షణమే అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.?"రాష్ట్రంలోనే తలమానికమైన ఉస్మానియా వైద్య కళాశాలలో ఇలాంటి ఘోరం జరగడం విచారకరం. రిజర్వేషన్ కోటాలో సీటు వచ్చిందంటూ తోటి సీనియర్లే హేళన చేయడం, అదనపు డ్యూటీలతో మానసిక ఒత్తిడికి గురిచేయడం అమానుషం. హాస్టల్ గదిలో అపస్మారక స్థితిలో పడి ఉన్న విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం వెనుక ఉన్న అసలు శక్తులను వెలికితీయాలి. కేవలం పని ఒత్తిడి అని సాకులు చెప్పి అధికారులను, దోషులను తప్పించే ప్రయత్నం చేయొద్దు" అని ఆయన హెచ్చరించారు.ర్యాగింగ్ ఆరోపణలను ప్రాథమిక దశలోనే కళాశాల ప్రిన్సిపాల్ తోసిపుచ్చడంపై నగేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధితుడి తల్లి నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నా, అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నేతృత్వంలో వేసిన విచారణ కమిటీ నివేదిక పారదర్శకంగా ఉండాలని, ఎక్కడా ఎవరి ఒత్తిళ్లకు లొంగకూడదని ఆయన స్పష్టం చేశారు.

పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి, సురేష్‌ను మానసికంగా వేధించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు నామమాత్రంగా కాకుండా, క్రియాశీలకంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జడ్చర్ల సమీపంలోని తండా నుంచి వచ్చి డాక్టర్ కావాలనుకున్న తన కలలను చిదిమేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పుట్టెడు దుఃఖంలో ఉన్న నాయక్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక భరోసా కల్పించి, అండగా నిలవాలని డిమాండ్ చేశారు."ఏకలవ్యుడి కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు అణగారిన వర్గాల విద్యార్థులకు వేధింపులు తప్పడం లేదు. చదువుల తల్లి ఒడిలో



ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా చూడటమే సురేష్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి





**సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి..**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు**
**చింతకుంట విజయరమణ రావు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

ఈనెల 20 సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆ దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,కౌన్సిలర్లు గ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఉద్యోగులకు చట్టబద్ధ పని వేళలు అమలు చేయాలి




**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కార్మిక సంఘాలు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు చట్టబద్ధమైన పని వేళలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించాయి. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) నగర కమిటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, కార్యదర్శి ఎం.ఎ. గౌస్ శనివారం కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగులకు నిర్దిష్ట పని వేళలు అమలు కావడం లేదని ఆరోపించారు. కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ (లోకల్ బాడీస్) తన ఇష్టానుసారంగా కార్యాలయ సమయాలు నిర్ణయించడం వల్ల ఉద్యోగులు రాత్రి 9 నుంచి 10 గంటల వరకు విధుల్లో కొనసాగాల్సి వస్తోందని తెలిపారు. ఉదయం 9 గంటలకు విధులకు హాజరైన సిబ్బంది విశ్రాంతి లేకుండా రాత్రి వరకు పనిచేయడం వల్ల తీవ్ర శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు రాత్రివేళ ఇంటికి చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎనిమిది గంటల పని విధానం అమల్లో ఉండగా, ఇక్కడ మాత్రం అది పాటించకపోవడం అన్యాయమని విమర్శించారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ఉద్యోగులకు చట్టబద్ధమైన పని వేళలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈ సమస్యపై సిడిఎంఎ హైదరాబాద్, ఆర్‌డిఎంఎ వరంగల్ అధికారులకు కూడా పోస్టు, ఇమెయిల్ ద్వారా వినతిపత్రాలు పంపినట్లు వారు తెలిపారు.

## ఇల్లు లేనివారికి న్యాయం చేస్తాం



**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

మంద కొమరమ్మ కాలనీ వాసుల దీక్షలు ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కాలనీవాసులు భారీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలను వివరించారు. ఇల్లు లేని వారికి నివాస సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు.వారి వినతిని ఆలకించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సానుకూలంగా స్పందిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మీకు ఇల్లు కల్పించడం నా బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరంగా తెలియజేశారు. 11వ డివిజన్ కార్పొరేటర్ దాసరి విజయ్ కూడా కార్యక్రమంలో పాల్గొని కాలనీ ప్రజలకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోండ్ర అరుణ, రెంటాల రాధా, మచ్చ సుజాత, రామంచ సరోజన, ఆవునూరి గౌరీ, అంబాల అర్చన, కనకం సుగుణ, మంద రవికుమార్, రాసపల్లి రవికుమార్, మైస రవీందర్, అంబాల రాజ్ కుమార్, మాతంగి కుమార్, కల్వల ప్రదీప్, పుల్లూరు కొమరయ్య, కొండ్ర శ్యామ్, ఈర్ల రవి తదితరులతో పాటు ఎంఆర్పీఎస్ నాయకులు కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, కాశిపేట సదానందం మాదిగ, మడిపల్లి దశరథం మాదిగ, కాశిపేట రాజయ్య మాదిగ, రాచర్ల రాజేశం మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధే లక్ష్యం



**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
**నర్సింగ్ కాలేజీ పనుల పరిశీలన..**
**కొత్త రహదారి ప్రారంభం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

రామగుండం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. శనివారం గోదావరిఖని ఎల్‌బీ నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీ పనులను ఆయన పరిశీలించారు.

నిర్మాణ పనుల నాణ్యత, వేగం, అవసరమైన సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పరుశురాం నగర్ వరకు నూతన రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కొత్త రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం



**: మనాలి ఠాకూర్**
**మారుతీ నగర్‌లో విస్తృత పర్యటన**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):**

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కట్టుబడి ఉన్నారని ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తెలిపారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ మారుతీ నగర్ ప్రాంతంలో శనివారం ఆమె విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర ప్రాథమిక సౌకర్యాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రౌండ్ లెవెల్‌లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మనాలి ఠాకూర్ పేర్కొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె విరమణ

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చలు సఫలం**

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్):**

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె విరమణకు వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో శుక్రవారం జరిగిన చర్చలు సఫలమవడంతో టీవీ 8 జేఏసీ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్టిజన్ల డిమాండ్లన్నింటిని పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. గత పది రోజులుగా ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 97 శాతం మంది ఆర్టిజన్లు సమ్మెలో పాల్గొనడంతో ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఆర్టిజన్లను కన్వర్షన్ చేయడం, ఏపీఎస్‌సీబీ నిబంధనలు అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క, సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగల అంశాలను తక్షణమే అమలు చేయాలని ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌కు సూచించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్టిజన్ నాయకుడు దుర్గం విశ్వనాథ్ మాట్లాడుతూ, తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారం చూపేందుకు ముందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, విద్యుత్ శాఖ అధికారులకు, జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం పునర్నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అవసరం



**మేయర్ మహంకాళి స్వామి**
**41వ డివిజన్‌లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):**

రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శనివారం 41వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. కార్పొరేటర్ మార్కపురి సూర్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ అధికారులు పాల్గొని ప్రధాన నాళాలు, కాలనీల్లో శానిటేషన్ పరిస్థితిని పరిశీలించారు. సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నాళాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గత పదేళ్లలో లేనంతగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి నాళాల శుద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రామగుండం అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు. నగరాన్ని అందమైన పట్టణంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డివిజన్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి



**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
**మెరిట్ విద్యార్థులకు సత్కారం**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సూచించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కో-ఎడ్యుకేషన్ విద్యాసంస్థల 2025--26 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో నాణ్యత పెంపుతో పాటు విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహార బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం కింద వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కేసీఆర్ బయిటకు వస్తున్నారు...

**హైదరాబాద్ :** సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు.

# నేతకానికి సర్కారు 'మొండిచేయి'!

**15 లక్షల జనాభా ఉన్నా లెక్కల్లో లేనట్టేనా?**
**కుల గణన నివేదికపై సమతా సైనిక దళ్ ఆగ్రహం**
**జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలి**
**డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్**

అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా విడుదల చేసిన కుల గణన వివరాల్లో నేతకాని సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది జనాభా ఉన్న నేతకాని కులాన్ని, ప్రభుత్వం విడుదల చేసిన ప్రధాన కులాల జాబితాలో ఎక్కడా ప్రస్తావించకపోవడం వారి అస్తిత్వాన్ని అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలో అనేక చిన్న కులాలను సైతం పరిగణనలోకి తీసుకున్న సర్కారు.. లక్షలాది జనాభా ఉన్న తమ వర్గాన్ని ఎలా విస్మరిస్తుందని ఆయన ప్రశ్నించారు.

**అస్తిత్వ పోరాటమే!:** వందలాది ఏళ్ల చరిత్ర కలిగిన నేతకాని సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా ఇప్పటికే వెనుకబడి ఉందని, తాజా లెక్కల ప్రకారం వారికి దక్కాల్సిన




వాటాను ప్రభుత్వం గాలికొదిలేసిందని నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. "15 లక్షల మంది జనాభా ఉన్న కులాన్ని జాబితాల్లో చూపకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ఇది కేవలం గణాంకాల పొరపాటు కాదు, ఒక వర్గానికి సంక్షేమ ఫలాలను దూరం చేసే ప్రయత్నం" అని ఆయన విమర్శించారు.

తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి: నేతకాని సామాజిక వర్గ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పలు డిమాండ్లు చేశారు: సమగ్ర సర్వే: నేతకాని జనాభాపై ప్రత్యేకంగా సమగ్ర సర్వే నిర్వహించి, శాస్త్రీయంగా లెక్కలు తేల్చాలి. రిజర్వేషన్లు: జనాభా నిష్పత్తికి అనుగుణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి. రాజకీయ ప్రాధాన్యం: నామినేటెడ్ పదవుల్లో, రాజకీయ నిర్ణయాల్లో ఈ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇవ్వాలి. ప్రభుత్వ నివేదికలో జరిగిన ఈ తప్పిదాన్ని వెంటనే సవరించి, నేతకాని ప్రజలకు భరోసా కల్పించాలని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు.

# బిజెపి మహిళా ద్రోహాన్ని నిలదీద్దాం.. బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం దుర్మార్గం

**రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ విజితా రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ విజితా రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తికి మోదీ సర్కార్ వెన్నుపోటు.. కాంగ్రెస్ పార్టీ కూడా పార్లమెంట్‌లో జరిగింది ప్రజాస్వామ్య విజయం కాదు, బిజెపి ఆడిన కపట నాటకం అని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ కూడా మహిళల పైన ఇది మాత్రం గౌరవం కూడా లేదు కాంగ్రెస్ పార్టీ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పి రాబోయే రోజుల్లో బిల్లుకు మద్దతు ఇవ్వాలని లేకపోతే చరిత్ర కాంగ్రెస్ మహిళ ద్రోగిగా మిగిలిపోతుందని అని అన్నారు మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ఇన్నాళ్లూ ఊరించి, తీరా పార్లమెంటులో బిల్లును వీగిపోయేలా చేసిన బిజెపి తీరును తీవ్రంగా ఖండిస్తున్నాను. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా మహిళకు సపోర్ట్ చేయకపోవడం చాలా ఘోరమైన అవమానపరిచారు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో మోదీ ప్రభుత్వం ఆడిన ఈ డ్రామా భారత మహిళా లోకాన్ని అవమానపరచడమే. దేశంలో తిరుగులేని మెజారిటీ ఉందని చెప్పుకునే బిజెపి సర్కార్, కీలకమైన రాజ్యాంగ సవరణకు కావాల్సిన 2/3 వంతు మెజారిటీని (352 ఓట్లు) సాధించలేకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. 528 మంది సభ్యులు హాజరైన సభలో కేవలం 298 ఓట్లు మాత్రమే సాధించారంటే, సొంత కూటమి సభ్యులను కూడా ఒప్పించలేని స్థితిలో మోదీ గారు ఉన్నారా? లేక కావాలనే బిల్లును పడగొట్టేలా తెర వెనుక డ్రామా నడిపించారా? బిజెపి డీఎన్ఏలోనే మహిళా వ్యతిరేకత ఉంది. డీలిమిటేషన్ పేరుతో కొత్త మెలికలు పెట్టి, బిల్లును అటకెక్కించడం ద్వారా మహిళా రిజర్వేషన్లపై మీకు చిత్తశుద్ధి లేదని మరోసారినిరూపితమైంది.ఎన్నికల ముందు మహిళల ఓట్ల కోసం 'మహిళా శక్తి' అని నినాదాలు చేయడం, తీరా సభలో ఓటింగ్ సమయానికి వెనకడుగు వేయడం మీ నైజం. 528 మంది సభ్యులు హాజరైతే, కేవలం 298 ఓట్లు మాత్రమే రావడం వెనుక మీ అంతర్గత ఒప్పందాలు ఏంటో ప్రజలకు తెలియదా?తెలంగాణలో మహిళా నాయకత్వాన్ని అణిచివేయాలని చూస్తున్న బిజెపికి, కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లు ఓటమి ఒక పెద్ద మాయని మచ్చ. మహిళల రిజర్వేషన్ల విషయంలో మీ ద్వంద్వ వైఖరిని ఊరూరా ఎండగడతాం.అసలు మహిళా రిజర్వేషన్ బిల్లుకు 'డీలిమిటేషన్' (నియోజకవర్గాల పునర్విభజన) అనే ముడి ఎందుకు పెట్టారు? 2024లోనే అమలు చేయొచ్చు కదా? అమలు చేసే ఉద్దేశం లేకే, బిల్లు వీగిపోయేలా కుట్ర పన్ని ఇప్పుడు విపక్షాలపై నెట్టడం మీ నైజం.రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించడం అంటే.. మహిళా సాధికారతకు ఉరితాడు వేయడమే. మెజారిటీ ఉండి కూడా బిల్లునునెగ్గించుకోలేకపోయారంటే, మీరు మహిళలకు అధికారం ఇవ్వడానికి సిద్ధంగా లేరని అర్థం. మోదీ గారు.. ఇది మహిళా లోకంపై మీరు చేసిన చారిత్రక ద్రోహం!మీకు నిజంగా మహిళలపై ప్రేమ ఉంటే, డీలిమిటేషన్ మరియు ఇతర నిబంధనలు లేకుండా వెంటనే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని గ్యారెంటీ ఇవ్వగలరా? చేతకానితనాన్ని విపక్షాల మీదకు నెట్టడం ఆపి, నైతిక బాధ్యత వహించండి.బిజెపి అంటేనే 'భారతీయ జుమ్లా పార్టీ'. మహిళలకు 33% రిజర్వేషన్ ఇవ్వడం



చేతగాక, ఆ నెపాన్ని విపక్షాలపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారు. దేశంలోని మహిళలు గమనిస్తున్నారు.. పార్లమెంట్‌లో మీరు ఆడిన ఈ కపట నాటకానికి రాబోయే రోజుల్లో మహిళలే మీకు బుద్ధి చెబుతారు.అని బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు విజిత రెడ్డి అన్నారు.

## నిరుపేదల కుటుంబాల ఇంటి నిర్మాణానికి చేయూత



**సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో ఇండ్లు కట్టుకొని సంవత్సరాలు గడుస్తున్న సిమెంట్ చేయించుకోలేని దీన పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలే రవీందర్ రెడ్డి సహకారంతో, వంగూరి నరసింహ,వంకూరి మల్లయ్య, గుమ్మడి పార్వతమ్మ, గుమ్మడి మంజుల, చినుకుంట్ల లలితమ్మ,పిరికిరాల పోచమ్మ అను నిరుపేద కుటుంబలకు సిమెంట్ పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో సిమెంటు లబ్ధి పొందిన ప్రజలు మాలె రవీందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ బండి రఘుపతి వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోస్కె శ్రీశైలం నాయకులు పెంటయ్య, యాదగిరి, నరసింహ, మల్లయ్య, గుమ్మడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి మరణం విషాదకరం

**మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



చారకొండ మండలం గోకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుడు భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గ్రామంలో నీ వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల తో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని చంద్రన్ పల్లి గ్రామానికి చెందిన మధు అప్పుల బాధ తో ఉరేసుకొని మరణించిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్,భూపతి రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టు బాటు ధర కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రలు



**ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మక్కలు, వరి, వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది, కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు రైతులు దళారుల మాటలను నమ్మి మోసపోకుడాదు చెప్పారు. ఎవరైనా రైతులు పొద్దు తిరుగుడు పండించిన రైతులు ఉంటే పడకల్ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో మాజీ చైర్మన్ అంజయ్య గౌడ్, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవికుమార్ మాజీ ఎం.పి.టి.సి లు ఎం అంబాజీ, సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు నర్సింలు, అజీజ్, పిఎసిఎస్ గోదాం ఇన్చార్జ్ విజేందర్ రెడ్డి వార్డు సభ్యులు వి శేఖర్, శ్రీశైలం, శ్రీరాములు,నాయకులు నరేందర్ గౌడ్,ఎస్ విజయ్ కుమార్, యూసుఫ్, వెంకటేష్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ ,ఏ పెంటయ్య గౌడ్, వి రాజు, ప్రకాష్ గౌడ్,ఆర్ భాస్కర్, పులిజాల విష్ణు, దుబ్బ నరేష్, కే యాదగిరి, దుబ్బ గణేష్ రమేష్, శ్రీకాంత్, రైతులు,నరసింహారెడ్డి, అంజిరెడ్డి, బాలస్వామి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల ద్రోహం

**హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనా లను కాపాడేందుకు కేంద్రం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... కాంగ్రెస్, ఇండియా కూటమిపై నిప్పులు చెరిగారు. బయట 'దక్షిణాది గౌరవం' అంటూ డ్రామాలు ఆడే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత గొంతు నొక్కేలా వ్యవహరించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని సంజయ్ మండిపడ్డారు. 2026 తర్వాత జరగబోయే పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యత కోల్పోయే ప్రమాదం ఉందని, దానిని అడ్డుకునేందుకే ప్రధాని మోదీ ఈ 'రక్షణ కవచం' లాంటి బిల్లును తెచ్చారని బండి సంజయ్ వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి మరణం విషాదకరం



**మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

చారకొండ మండలం గోకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుడు భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ గ్రామంలో నీ వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల తో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,వ్యవసాయ కమీషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నకిన మోని పెద్దయ్య యాదవ్ ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన వివరాలు..

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



నేడు కల్వకుర్తి నియోజక వర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో, తలకొండపల్లి మండల నిరుద్యోగ యువతకు రెండవ ఉచిత ఎస్ఐ ఔ కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం.ఉదయం 10 గంటలకు తలకొండపల్లి పట్టణ కేంద్రంలోని రెడ్డి మెస్ కాంప్లెక్స్ అనంతరం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు హాజరుకానున్నారు అనంతరం చారకొండ మండలం లోని గోకారం గ్రామం లో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కీ.శే.అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.అనంతరం కల్వకుర్తి మండలం,జీడిపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం మరణించిన మాజీ సర్పంచ్ కీ.శే మంగ ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించనున్నారు,అనంతరం కడ్తల్ మండలం,పల్లె చెలుక తండా ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కీ.శే.విస్లావత్ పాండు నాయక్ కుటుంబాన్నిపరామర్శించనున్నారు.కావున,ప్రింట్ ఔ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరు హాజరుకలగాలరని కోరారు.

## దంచికొడుతున్న ఎండలు.. ఇంట్లో ఉన్నా వడదెబ్బ ముప్పు




**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణ రాష్ట్రం తో పాటు తలకొండపల్లి మండలశీలో గత 15 రోజులుగా ఎండా కాలం ప్రారంభం కావటంతో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు మండుతున్న ఎండలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అని తీవ్రమైన ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండా కాలంలో ప్రధానంగా వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతూ ఉంటారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు కొన్ని సార్లు ఇంట్లో ఉన్నా.. వడ దెబ్బకు గురయ్యే ఛాన్స్ ఉందని కోరారు. ఈ జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ ముప్పు నుంచి తప్పించుకోవచ్చునని డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మున్సిపాలిటీలోని సుభాష్ నగర్ కి చెందిన ఆర్య వైశ్య కారుపాకుల వరుణ్ తేజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ , బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ సాదిక్,కనుక సత్యనారాయణ, షకీల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గుప్తా, పోల నరేష్, ఆకారం శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**11 రోజులకు చేరిన న్యాయవాదుల దీక్ష.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**



పెద్దపల్లి పట్టణ పరిధిలోని జిల్లా కోర్టు భవన సముదాయం నిర్మించాలని డిమాండ్ తో పెద్దపల్లి లోని న్యాయవాదులు గత సంవత్సర కాలంగా పోరాటం చేస్తున్నారు. రాఘవపూర్ లో కోర్టు ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్దపల్లి పట్టణ పరిధిలోనే ఐటిఐ కళాశాల ప్రాంగణంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సుమారు 10 ఎకరాల భూమిలో గాని లేదా కలెక్టరేట్ పరిధిలో ఉన్న సుమారు నాలుగున్నర ఎకరాల భూమిలో గాని లేదా వ్యవసాయ మార్కెట్ పరిధిలో గాని జిల్లా కోర్టును నిర్మించాలని కోరుతూ పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మల్లేశం, ప్రధాన కార్యదర్శి శ్రీ రాచూరి శ్రీకాంత్ ఇతర ఈసీ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు గత 11 రోజులుగా తమ విధులను బహిష్కరించి రిలే దీక్షలు చేస్తున్నారు... న్యాయవాదుల డిమాండ్ కు జిల్లా పరిధిలోని గోదావరిఖని, మంథని, సుల్తానాబాద్, ఓదెల నంది మేడారం బార్ అసోసియేషన్ లు కూడా తమ మద్దతును ప్రకటిస్తున్నాయి.. తమ న్యాయమైన కోరికను పేద ప్రజల, మహిళల కక్షిదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి పట్టణ పరిధిలో జిల్లా కోర్టు భవన సముదాయం నిర్మాణం కొరకు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా న్యాయవాదులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా క్రాంతి సింగ్, రెడ్డి నర్సింగశీ ఆసరి రమేష్ యాదవ్, సాయికుమార్,కిషోర్, శ్యాంబాబు, శ్రీధర్, శ్రీనివాస్, శివ, సంతోష్,అశోక్, .సాయి కృష్ణ, శరత్, సతీష్,హరీష్,వంశీ,

# తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం



**మహబూబ్ నగర్** మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ,ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వంశీ కృష్ణ తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థలో నియంతృత్వానికి తావులేదని లోకసభ లో నిరూపితమైంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చాలనే వారికి నిన్నటి బిల్లు వీగిపోవడం చెంపపెట్టు లాంటిది. 44 సంవత్సరాలుగా వాళ్ళ పార్టీకి ఒక్క బీజేపీ మహిళా అధ్యక్షురాలు లేదు. కాంగ్రెస్ పార్టీ పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించింది. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ యాక్ట్. స్థానిక సంస్థలు ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ.. మహబూబ్ నగర్ మేయర్ మహిళా అయింది అంటే కాంగ్రెస్ పార్టీ . రాజకీయ పరమైన నియంతృత్వం. డిలిమిటేషన్ ద్వారా దక్షిణ భారతదేశానికి అన్యాయం జరిగే విధంగా సీట్లు పెంచడంతో పాటు దానికి మహిళా బిల్లు జోడించడం అంటే వారికి చిత్తశుద్ధి లేదు. మా పార్టీ అధ్యక్షురాలు, ప్రధాని,రాష్ట్రపతి, లోకసభ స్పీకర్ ను మహిళలను చేసిన చరిత్ర కాంగ్రెస్ దని అన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా బిల్లు వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్లు వచ్చేలా పెట్టండి. మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ కోటా ఉండాలని కాంగ్రెస్ పార్టీ స్టాండ్. సంఖ్యా బలం ఉందని ఇష్టారీతిన వ్యవహరించారు ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించడం వల్లే బిల్లు వీగిపోయింది..హ్యాట్సాఫ్ ఇండియా కూటమి ఎంపీలకు 2/3 శాతంలో 54 ఓట్లు తక్కువ వచ్చాయి. మహిళలకు సంబంధించి మొసలి కన్నీరు కారుస్తూ డిలీమిటేషన్ తో లేకగడుతూ ఇండివిజువల్ కాకుండా బిల్లు పెట్టారు ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వంగా కూని చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకే కట్టుబడి ఉందని అన్నారు. మహిళా సాధికారతగా వెళ్తున్న తెలంగాణ మహిళలు బీజేపీ కుట్రలు తిప్పికొట్టాలి. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష దశాబ్దాలుగా ఉంది. విద్యార్థులు,యువకులు అమరులైతే ఆనాడు పార్లమెంట్ సభ్యుడిగా కొట్లాడి ఆర్టికల్ 3 ద్వారా లోకసభ,రాజ్యసభ లో ఆమోదం పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. బీజేపీ ఎంపీ దుర్మార్గుడు తెలంగాణ విభజన ను భారత్ పాకిస్థాన్ విభజన తో పోల్చి అవమానపరిచే విధంగా మాట్లాడారు. అదే సభలో ఉన్న తెలంగాణ బీజేపీ ఎంపీలకు చీము నెత్తురు లేదా అని నిలదీసారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కాకినాడ తీర్మానం లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్నది ఎవరు. మీ వల్లే తెలంగాణ ఆలస్యం అయింది. మాంద్రులు తెలంగాణ విభజన ను వ్యతిరేకించిన స్వయంగా అద్వానీ తో చర్చించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరిచారు. తెలంగాణ రాష్ట్ర కోసం రాజీనామా చేయమని అంటే పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి తేజస్వి సూర్య తప్పుయింది అని ఒప్పుకున్నారు అని అంటున్నారు. తేజస్వి మాటలు రికార్డుల నుండి తొలగించకపోతే కిషన్ రెడ్డి,బండి సంజయ్,స్థానిక ఎంపీ డీకే అరుణ మీరు తెలంగాణ ద్రోహులుగా మిగులుతారు. ఇది రాజకీయం కాదు తెలంగాణ ఆత్మగౌరవం తెలంగాణ కోసం కాళ్లు మొక్కినొల్లం..పార్లమెంట్ లో కొట్లాడీనోల్లాం తెలంగాణ కు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం డిలిమిటేషన్ పై ఆల్ పార్టీ మీటింగ్ పెట్టీ మీ ఆలోచనలు చెప్పి సలహాలు సూచనలు అడిగారా, బిల్లు వీగిపోయిన బతికున్న చచ్చిపోయిన శవం లాగ. బీజేపీ కేంద్ర ప్రభుత్వం డిలిమిటెషన్ కి మహిళా బిల్లు కలిపి పెట్టొద్దు. రాహుల్ గాంధీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుందని అన్నారు.

# లివర్ సమస్యలకు ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదు

## లివర్ డే సందర్భంగా మెడికవర్లో అవగాహన సదస్సు




**కరీంనగర్ :** లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని అనేక కారణాలతో లివర్ డ్యామేజ్ అవుతుందని మెడికవర్ వైద్యులు అన్నారు.వరల్డ్ లివర్ డేను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెగ్యులర్‌గా ఆల్కహాల్ సేవించడం వల్ల స్లోగా లివర్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు.కల్తీ ఆహారం,కల్తీ నూనెల కారణంగా కూడా లివర్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని.తాత్కాలిక ఉపశమనం ఇచ్చే ఈ మందులు,చాలా మందికి రోజువారీ అలవాటుగా మారిపోతున్నాయన్నారు.పారాసిటామల్ డోస్ ఎక్కువైనా లివర్‌పై ప్రభావం చూపుతుందన్నారు. అయితే, వైద్యుల పర్యవేక్షణ లేకుండా దీర్ఘకాలంగా ఏ మందులు వాడినా ఆరోగ్యానికి హానికరమేనని సూచించారు. నిరంతర అలసట,కండరాల క్రాంప్స్,తల తిరగడం,గుండె దడ,చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం,జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే.లివర్ ఆరోగ్యాన్ని కూడా కాపాడినట్లే అన్నారు.కొన్ని క్యాన్సర్ల వల్ల కూడా లివర్ డ్యామేజి అయ్యే ప్రమాదం ఉందని,చెట్ల మందులు,పసర్లను నమ్ముకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు.వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని,ఫ్యాటి లివర్‌కు చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవముగా లివర్ పనిచేస్తుందని. లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన.ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్,సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి,జనరల్ సర్జన్ డాక్టర్ తాహా,అనెస్తీషియా డాక్టర్ వినయ్,క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిస్తే సహించేది లేదు:

### వనపర్తిలో భగ్గుమన్న నిరసన



**వనపర్తి** : పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును అవమానపరిచేలా బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద లక్కాకుల సతీష్ నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది.తేజస్వీ సూర్యతో పాటు, తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైన రాష్ట్ర బిజెపి ఎంపీల దిష్టిబొమ్మలను నిరసనకారులు దహనం చేశారు.ఈ సందర్భంగా లక్కాకుల సతీష్ గారు మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, ప్రాణ త్యాగాలను గౌరవిస్తూ శ్రీమతి సోనియా గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. అవమానకర పోలిక: దేశ విభజన నాటి రక్తపాతంతో, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన తెలంగాణను పోల్చడం కోట్లాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు."తెలంగాణ రాష్ట్రం అనేది అమరవీరుల త్యాగాల ఫలం. అటువంటి పవిత్రమైన పోరాటాన్ని భారత విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య అజ్ఞానానికి నిదర్శనం. వెంటనే ఆయన తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి."? లక్కాకుల సతీష్ 1. ×బహిరంగ క్షమాపణ: తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి. 2. ×బిజెపి ఎంపీల మౌనం: పార్లమెంట్‌లో తెలంగాణను అవమానిస్తుంటే నోరు మెదపని రాష్ట్ర బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి.

ఈ కార్యక్రమం లో లక్కాకుల సతీష్ , బాపంపల్లి వెంకటేష్ , బోయ మురళి ,రాజా నర్సింహ , జిల్లా ఆర్టీఏ సభ్యులు జహంగీర్, మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ , సూరి ,అయూబ్ ఖాన్ , వసీం , ఇర్ఫాన్ , పాషా ,యదిగిరి జయానంద్ , తిరుపతి , మతీన్ ,రాజు , అశోక్ , అమర్ , యాసిన్ , శరత్ , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం కమాన్ పూర్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల మండల కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాన్ని నిర్వహించగా.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ పాల్గొని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, పాలకవర్గ సభ్యులు, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సిఎస్ఆర్ నిధుల క్రింద రూ. 43 లక్షలు మంజూరు చేశారు. ఫ్రీజర్ బాక్స్ తో కూడిన వైకుంఠ రథానికి 20 లక్షలు, కమాన్ పూర్ బస్టాండ్ నిర్మాణం కోసం 10 లక్షలు, చిల్డ్రన్ పార్క్ నిర్మాణం కోసం 13 లక్షలు మంజూరు చేసిన వాటిలో ఉన్నాయి. కమాన్ పూర్ గ్రామం పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేరపల్లి గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం...



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

స్వయం సహాయక సంఘాలలోని మహిళలను వ్యాపార వేత్తలు గా చేయాలనే లక్ష్యంతో ాజు-ా, ాాజుూా సంయుక్తం గా నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగంగా ఈ రోజు మన గ్రామంలో సెర్ప్, అలిప్ అధికారులు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంని గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య చే ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ... మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి శ్రీధర్ బాబు ఆశయం అని మహిళ సంఘాల అభివృధి కోసం ఎనలేని కృషి చేస్తున్నాడని ఆయన ఆశయ స్ఫూర్తిగా మహిళలు శిక్షణ పూర్తి చేసి అనితికాలం లోనే వ్యాపార వేత్తలు గా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ంవతీజూ, ఖశ్రీఘుజూ అధికారులతో పాటు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పేరపల్లిగ్రామ జూా శివలీల ,జశీ స్రవంతి, మహిళా సంఘాల లీడర్లు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గాయత్రి జూనియర్ కళాశాల అద్భుత ప్రతిభ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" జహీరాబాద్**

శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు (× పి ఈ ) మార్చి 2026లో అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ శాంత కుమార్ తెలిపారు. కళాశాల యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, అన్ని విభాగాలలో విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారు.గణితం−−భౌతిక శాస్త్రం−−రసాయన శాస్త్రం (ఎంపీసీ) విభాగంలో 467/470 మార్కులు, జీవశాస్త్రం−−భౌతిక శాస్త్రం−−రసాయన శాస్త్రం (బైపీసీ) విభాగంలో 437/440 మార్కులు, వాణిజ్యం−−ఆర్థిక శాస్త్రం−−పౌరశాస్త్రం (సీఈసీ) విభాగంలో 490/500 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో కూడా విద్యార్థులు విశేషంగా రాణించారు. ఎంపీసీ విభాగంలో 991/1000, బైపీసీ విభాగంలో 995/1000, సీఈసీ విభాగంలో 977/1000 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శాంత్ కుమార్ గారు విద్యార్థులను అభినందిస్తూ, అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. ముఖ్యంగా భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, రసాయన శాస్త్రం అధ్యాపకుల సహకారం విశేషమని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం ఈ ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం..

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్**



స్థానిక రంగంపల్లి 10వ వార్డులో డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేక వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ అక్కేపల్లి సుజాత క్రాంతి చైర్మన్ నూగిల్ల మల్లయ్య దృష్టి తీసుకురాగా శనివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్ తో వార్డును సందర్శించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులో సిసి రోడ్లు, మురికి కాలువలు ఇతరాత్ర పనుల నిర్మాణనికి టెండర్లు పూర్తి కావడం జరిగింది అని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. 10వ వార్డులో అతి త్వరలో పనులు మొదలుపెడ్తామని కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత మా మున్సిపల్ కౌన్సిల్ది అని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎలక్ట్రిషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, జవాన్ వేణులాల్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రవిబాబు 'రేజర్' ట్రైలర్ విడుదల..

**మే 8న థియేటర్లలోకి రానున్న యాక్షన్ థ్రిల్లర్!**

టాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు రవిబాబు స్వీయ దర్శకత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తూ రూపొందించిన చిత్రం 'రేజర్' ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. క్రైమ్ మరియు యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే.. ఈ చిత్ర కథాంశం ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఓ వ్యక్తి శక్తివంతమైన రాజకీయ మరియు నేర వ్యవస్థతో చేసే పోరాటం చుట్టూ తిరుగుతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రవిబాబు అత్యంత భయంకరంగా, రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు. 'జీబర్‌ఐషెవ షఐశ్రీశ్రీ ఎవ ఎతీఝ్ఖశ్రీ' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా ట్రైలర్‌లోని యాక్షన్ సన్నివేశాలు చాలా ఉద్వేగభరితంగా మరియు హింసాత్మకంగా ఉండబోతున్నాయని స్పష్టమవుతోంది. గతంలో 'అవును', 'నచ్చావులే' వంటి వైవిధ్యమైన చిత్రాలను అందించిన రవిబాబు, ఈసారి కూడా ఒక సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారు. మరోవైపు ఈ చిత్రం విడుదల తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. మే 8వ తేదీ రవిబాబు తండ్రి, దివంగత ప్రముఖ నటుడు చలపతిరావు గారి జయంతి కావడంతో, ఆయన జ్ఞాపకార్థం అదే రోజున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ చిత్రాన్ని సురేష్ బాబు సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. రవిబాబు దర్శకత్వం వహించడమే కాకుండా కథను కూడా ఆయనే అందించారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్. రాజేష్ సంగీతం అందించగా, చరణ్ మాధవనేని ఛాయాగ్రాహకుడిగా, సతీష్ పొలోజు యాక్షన్ కొరియోగ్రఫర్‌గా వ్యవహరించారు. వేసవి కానుకగా విడుదలవుతున్న ఈ 'రేజర్' బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి.



## తిరువీర్ ఖాతాలో మరో హిట్ పడినట్టేనా?



ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నటుడిగా తనకంటూ తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో తిరువీర్ ఒకరు. తాజాగా ఆయన హీరోగా నటించిన చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటించగా, అజయ్ ఘోష్ కీలక పాత్రలో కనిపించారు. ఎస్.పి. దుర్గా నగేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మిత్రవింద మూవీస్ బ్యానర్‌పై నిర్మించారు. కె.ఎమ్. రాధాకృష్ణన్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఈ మూవీ ఈరోజు భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాపై తిరువీర్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. మరి ఆయన అంచనాలను ఈ చిత్రం అందుకుందా? ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంది? ఇప్పుడు తెలుసుకుందాం. ఈ చిత్రంలో ప్రతాప్ (తిరువీర్) ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న వ్యక్తిగా కనిపిస్తాడు. తన తండ్రి (అజయ్ ఘోష్)కు ఇష్టం లేకపోయినా, తాను ప్రేమించిన అమ్మాయి బుజ్జమ్మ (పాయల్ రాధాకృష్ణ)ను పెళ్లి చేసుకుంటాడు. పెళ్లి తర్వాత కొంతకాలం పాటు వీరి వైవాహిక జీవితం సాఫీగా సాగుతుంది. అయితే ఒక సమయంలో ప్రతాప్ నిద్రలో ఒక వింత ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడని బుజ్జమ్మకు తెలుస్తుంది. ఆ సమస్య కారణంగా ఆమె అతన్ని వదిలి వెళ్లిపోతుంది. అంతగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వదిలి వెళ్లిపోయేంత తీవ్రమైన ఆరోగ్య సమస్య ఏమిటి? ప్రేమ వివాహం చేసుకున్నందుకు ముందే అసంతృప్తిగా ఉన్న ప్రతాప్ తండ్రి ఆ తర్వాత ఎలా స్పందించాడు? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ సినిమాలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన నటులు ఇద్దరు తిరువీర్ మరియు అజయ్ ఘోష్. వీరిద్దరూ ఒకరితో ఒకరు పోటీపడి నటించినట్లు అనిపిస్తుంది. కథను ముందుకు నడిపించడంలో ఈ ఇద్దరూ రెండు పిల్లర్లలా నిలిచారు. బుజ్జమ్మ పాత్రలో నటించిన పాయల్ రాధాకృష్ణ కూడా తన పాత్ర పరిధిలో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగ సన్నివేశాల్లో ఆమె నటన సహజంగా అనిపిస్తుంది. సినిమా మొత్తం పెద్ద పెద్ద సస్పెన్స్ ట్విస్టులు లేకపోయినా, సరదాగా సాగిపోయే కథనంతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే ప్రయత్నం చేసింది. కథనం సింపుల్‌గా ఉండటం వల్ల ప్రేక్షకులకు బోర్ అనిపించకుండా సాఫీగా ముందుకు సాగుతుంది. మొత్తంగా చూసుకుంటే, ఈ చిత్రం భారీ ట్విస్టులు ఆశించే ప్రేక్షకులకు కాకుండా, సరదాగా కుటుంబంతో కలిసి వీకెండ్‌లో చూసే లైట్ ఎంటర్‌టైనర్‌గా అనిపిస్తుంది.

## హిట్ దర్శకుడితో విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రకటన




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరో సినిమాను తాజాగా ప్రకటించారు. ప్రస్తుతం రణబాలి, రౌడీ జనార్దన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన మరో సినిమా ప్రకటించి జోరు పెంచాడు. 'హాయ్ నాన్న' ఫేం శౌర్యువ్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు విజయ్ దేవరకొండ తాజాగా ప్రకటిస్తూ తన టీమ్‌తో ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. రష్మిక మందన్నతో పెళ్లి తర్వాత దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న 'రణబాలి' షూటింగ్‌లో విజయ్ దేవరకొండి బిజీ అయిపోయాడు. మరోవైపు రెండోది రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన' కోసం పనిచేస్తున్నాడు. ఇప్పుడు శౌర్యువ్ దర్శకత్వంలో మరో సినిమా ప్రకటించి ఆశ్చర్యపరిచాడు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా హషీమ్ అబ్దుల్ వాహబ్ పనిచేయనున్నారు. ఆయన గతంలో ఖుషి, హాయ్ నాన్న, 8వసంతాలు, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలకు సంగీతం అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనుంది. నానితో 'హాయ్ నాన్న' వంటి లవ్‌స్టోరీతో భారీ హిట్ కొట్టిన దర్శకుడు శౌర్యువ్- వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్.. ఇప్పుడు విజయ్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయనున్నారు. 'హాయ్ నాన్న' తర్వాత ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఒక కథ రాసుకున్నాడని ప్రచారం జరిగింది. హీరోగా జూనియర్ ఎన్టీఆర్ అనుకున్నారట. కానీ, తారక్‌కు ఉన్న కమిట్‌మెంట్స్ వల్ల కుదరకపోవడంతో అదే స్టోరీని విజయ్‌కి చెబితే నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని ప్రచారంలో ఉంది.



## విడాకులపై ఎలాంటి పశ్చాత్తాపం లేదు

అల్లు అర్జున్ 'దేశముదురు' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన హన్సిక.. అనతికాలంలోనే హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా పలు సినిమాలు, షోస్ చేస్తూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఇక ఇటీవల ఈ బ్యూటీ తన భర్త సొహెల్ కతురియాతో విడాకులు తీసుకున్నట్లు ప్రకటించి వార్తల్లో నిలిచింది. అయితే.. తాజా ఇంటర్వ్యూలో తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'విడాకుల విషయంపై నేను ఎప్పుడూ స్పష్టత ఇవ్వలేదు. ఇవ్వాలని కూడా అనుకోవడం లేదు. డివోర్స్ అనేవి పూర్తిగా మా వ్యక్తిగతం. వాటికి సంబంధించిన కారణాలు మా మధ్యే ఉండాలి. అయితే.. విడాకులు తీసుకోవడంపై నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు అది దిగిపోవడమే మంచిది. ప్రస్తుతం నేను మానసికంగా బాగానే ఉన్నాను. నా వ్యక్తిగత జీవితంపై ప్రజల అభిప్రాయాల కంటే నాకు నా ఆరోగ్యం, శేయస్సు చాలా ముఖ్యం. ప్రజలకు కావాల్సింది హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ అవి వచ్చాయి. నా కష్టసమయంలో నా ఫ్యామిలీ నాకు ఎంతో అండగా నిలిచింది. విడాకుల తర్వాత కొంచెం ఫ్రెష్ అవ్వడానికి జపాన్ వెళ్లొచ్చాను' అని చెప్పుకొచ్చింది హన్సిక.



## ఓటీటీలోకి బ్యాండ్ మేళం మూవీ

'కోర్ట్' సినిమాతో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేసిన క్రేజీ జంట హర్ష రోషన్, శ్రీదేవి కలయికలో వచ్చిన చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్‌తోనే సూపర్ బజ్ క్రియేట్ చేసుకుంది. ఇక భారీ అంచనాల మధ్య మార్చి 26న థియేటర్స్‌లోకి వచ్చి.. పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధం అవుతున్నది. బ్యాండ్ మేళం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకోగా.. 'మీరు మెచ్చిన జంట మరోసారి దరువేయబోతోంది.. మీరు సిద్ధమా?' అనే క్యాప్షన్ ఇచ్చి ఈనెల 24 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com